NICRA

National Innovations in Climate Resilient Agriculture

ICAR ATARI HYDERABAD

# చిత్తూరు జిల్లాలో జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం యొక్క ప్రభావం



రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి

సంకలనం

డా. యస్. శ్రీనివాసులు, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్

పి.యస్. సుధాకర్, ఉద్యాన విభాగ శాస్త్రవేత్త

సహకారం

వి. దివ్య, సేద్య విభాగ శాస్త్రవేత్త

టి. రాము కుమార్, విస్తరణ విభాగ శాస్త్రవేత్త

రూపకల్పన

వి. దేవి, కంప్యూటర్ ప్రోగ్రామర్

ప్రతులు : 500

ప్రచురణ : 2021

ముద్రణ : సాయిశ్రీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, తిరుపతి

**NICRA**

**National Innovations in Climate Resilient Agriculture**

# చిత్తూరు జిల్లాలో జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం యొక్క ప్రభావం


## రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి

వనస్థలి, కరకంబాడి పోస్ట్, రేణిగుంట మండలం, చిత్తూరు జిల్లా

ఆంధ్ర ప్రదేశ్-517 520, ఫోన్: 7981070420

E-mail: rasskvk@gmail.com, Website:kvkchittoor.org

# విషయ సూచిక

ఉపోద్ఘాతము

సహజ వనరుల సంరక్షణ

పంటల సాగు కార్యక్రమాలు

పశువులకు సంబంధించి కార్యక్రమాలు

సంస్థాగత కార్యక్రమాలు

నిక్రా ప్రాజెక్టులో చేపట్టిన కార్యక్రమాలు

శిక్షణా కార్యక్రమాలు

విస్తరణ కార్యక్రమాలు

పశువైద్య శిబిరాలు

వర్క్ షాప్స్

నిక్రా గ్రామాలను సందర్శించిన అధికారులు

అవార్డులు

# చిత్తూరు జిల్లాలో జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం యొక్క ప్రభావం

మన దేశంలో వ్యవసాయ ఉత్పత్తిలో వర్షపాతం అత్యంత ముఖ్యమైన పాత్ర కలిగి వుంది. అసమానమైన, అనిశ్చితమైన మరియు అస్థిరమైన వర్షపాత విస్తరణ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో తక్కువ ఉత్పాదకతకు దారితీస్తున్నది. దేశ వ్యాప్తంగా వాతావరణ మార్పుల వలన వర్షాలు ఆలస్యంగా ఆరంభమవటం (లేదా) వర్షం త్వరగా నిష్క్రమించటం వలన కరువు పరిస్థితులు ఏర్పడి పంట నష్టం ఎదుర్కోవటం జరుగుతున్నది. ఈ వాతావరణ నేపథ్యంలో వివిధ రాష్ట్రాలలో వరద మరియు కరువు పీడిత ప్రాంతాలను గుర్తించి తగు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, వ్యవసాయాభివృద్ధిని సాధించి, వలసలను నిరోధించడానికి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ICAR), న్యూఢిల్లీ వారు "జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం" (NICRA) దేశంలోని 121 జిల్లాలలో ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరువు పీడిత జిల్లాలలో చిత్తూరు ఒకటి. గడిచిన 10 సంవత్సరాలలో  చిత్తూరు జిల్లా 6 సంవత్సరాలుగా తీవ్రమైన వ్యవసాయ కరువు పరిస్థితిని ఎదుర్కొంది. ఈ వాతావరణ నేపథ్యంలో వ్యవసాయ సాంకేతికత వినియోగ పరిశోధన సంస్థ (ATARI-అటారి) మరియు కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ (క్రీడా-CRIDA), హైదరాబాద్ వారి సహకారంతో రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం వారు జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం (నిక్రా) ను క్లస్టర్ గ్రామాలైన చిన్నగొట్టిగల్లు మండలానికి చెందిన చిట్టేచర్లలో 2015 వ సం॥ మరియు 2018 వ సం॥లో దీనదార్లపల్లి పంచాయితీలలో ప్రారంభించారు. చిత్తూరు జిల్లాలోని చిన్నగొట్టిగల్లు మండలంలోని చిట్టేచర్ల మరియు దీనదార్లపల్లి పంచాయితీలు వాతావరణ దుర్బలత్వం మరియు తీవ్రమైన పంట వైఫల్యాలకు మినహాయింపు కాదు. వేసవిలో చాలా వేడిగా మరియు శీతాకాలంలో మితమైన వేడిగా ఉండే వాతావరణంలో ఉన్నాయి. ఈ గ్రామాల్లో వ్యవసాయం ప్రధానంగా వర్షాధారంగా వుంటుంది. కొన్ని సంవత్సరాలలో ఋతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమైతే విత్తడం ఆలస్యమవటం ఋతుపవనాల  ముందస్తు విరమణ కారణంగా పంట కోతదశలో కరువు లేదా బెట్ట ఏర్పడి తక్కువ ఉత్పాదకతకు దారితీస్తున్నది. ఈ క్లస్టర్ గ్రామాల్లోని జనాభాలో ఎక్కువ మంది వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారు.

క్లస్టర్ గ్రామాల్లోని 350 వ్యవసాయ కుటుంబాలలో, దాదాపుగా అందరూ చిన్న మరియు సన్నకారు రైతులే. ఈ గ్రామాల్లో మామిడి, టమాట, వరి మరియు వేరుశనగ ప్రధాన పంటలుగా సాగులో చేయ బడుతున్నాయి. చాలా మంది రైతులు తమ స్థిరమైన



జీవనోపాధికి సహాయపడే పాడి పరిశ్రమను ఒక వ్యాపారంగా కలిగి ఉన్నారు.

ఈ "నిక్రా" పథకం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం గ్రామాలలోని రైతులకు శిక్షణా కార్యక్రమాలు, ప్రదర్శనా క్షేత్రాలు ద్వారా ఆధునిక సాంకేతిక సమాచారాన్ని చేరవేసి వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉత్పాదకతను పెంచడం, వివిధ మార్గాల ద్వారా నేల మరియు నీటిని సంరక్షించి అందుబాటులో వున్న వనరులను సమర్థవంతంగా వినియోగించేలా రైతులకు అవగాహన కలిగించడం.

## కార్యక్రమాల నిర్వహణ



గ్రామంలోని రైతులతో 'గ్రామ వాతావరణ ప్రమాద నిర్వహణ కమిటీ' (VCRMC) ఏర్పాటు చేసి, వారి సలహాలతో కెవికె వారు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని వివిధ అంశాలైన సహజ వనరుల యాజమాన్యం, పంటల సాగు, పాడిపశువులు, కోళ్ళ పెంపకం మరియు సంస్థాగత విధానాల వంటి కార్యక్రమాల పై దృష్టి సారించి ఈ ప్రాంతంలో నిక్రా పథకాన్ని అమలు చేయడం జరిగింది.

## ఎ. సహజ వనరుల సంరక్షణ

### 1. సామూహిక చెరువుల పునరుద్ధరణ:

నిక్రా పథక కాలంలో రాస్-కెవికె వారు నిక్రా గ్రామాలకు చెందిన 12 సామాజిక నీటిపారుదల చెరువులను పునపుద్ధరించారు. ఇందులో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించడం, పూడిక తీత (డి-సిల్టింగ్), చెరువు ఆనకట్లను బలోపేతం చేయడం, మొరవ కాల్వలను మెరుగుపరచడం, చెరువులకు వర్షపు నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడం ద్వారా అదనపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచటం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. పునరుద్ధరించిన నీటి చెరువుల ద్వారా 10002 క్యూబిక్ మీటర్ల నీటి నిల్వల సామర్థ్యాన్ని పెంచడం తద్వారా చెరువుల ఆయకట్టు పరి సరాల్లోని 129 బోరు బావుల్లో భూగర్భ జలమట్టం పెరిగింది. దీని వలన సుమారు 242 రైతు కుటుంబాలు ప్రయోజనం పొందాయి మరియు 201 హెక్టార్ల అదనపు విస్తీర్ణంలో తమ పంటలను పండించుకోగలిగాయి.








## 2. బోరు బావుల రీచార్జి చేయుట

అదే విధంగా దత్తత గ్రామాలలో 32 మంది రైతులకు చెందిన 15 బోరుబావులను రీచార్జ్ చేయడానికి మరియు వర్షపు నీటితో వాటిన క్రియాశీలకంగా మార్చడానికి కెవికె వారు వాటిని పునరుద్ధరించటం జరిగింది. దాని ఫలితంగా, భూగర్భ జలమట్టం 5-10 అడుగులు పెరగటంతో రైతులు 32.5 హెక్టార్ల అదనపు విస్తీర్ణంలో వేరుశనగ, టమాట, వరి పంటలు సాగు చేయగలిగారు.



## 3. ప్లాస్టిక్ మల్చింగ్

టమాటలో నీటి వినియోగాన్ని తగ్గించి, పంట కీలక దశల్లో కలుపును నివారించి ఉత్పాదకతను పెంచడానికి పాలిథిన్ మల్చింగ్ పద్ధతిని ప్రోత్సహించడం జరిగింది. దాదాపు 43 మంది రైతులకు చెందిన 12.5 హెక్టార్లలో ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించటం జరిగింది. ఈ పద్ధతిలో సుమారు 10 నుండి 12 నీటితడుల ఆదా కావటం, 56.2% కలుపు తగ్గటమే కాకుండా, 23.1% పండ్ల దిగుబడి పెరగటం జరిగింది. ప్రస్తుతం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు దాదాపు 80 హెక్టార్ల విస్తీర్ణంలో టమాట, దోస, కూరగాయలు, పూల తోటలు, బొప్పాయి వంటి పంటలలో అనుసరిస్తున్నారు.



## 4. పచ్చిరొట్ట పైర్ల పెంపకం

చాలా మంది రైతులు మామిడి తోటలలో చెట్ల మధ్యలో అంతర సేద్యం చేయకుండా ఖాళీగా వదిలిపెట్టడం వలన తోటలలో కలుపు మొక్కల పెరుగుదల, పోషకాల క్షీణత మరియు నేలకోత కారణంగా నిస్సారవంతమైన నేల ఏర్పడి తక్కువ పండ్ల దిగుబడులను పొందుతున్నారు. దీన్ని దృష్టిలో వుంచుకొని కెవికె వారు 160 మంది రైతులతో 135 హెక్టార్ల మామిడి తోటలలో పచ్చిరొట్ట పైర్ల పెంపకాన్ని ప్రాచుర్యపరుచుటకు జనుము విత్తనాన్ని సరఫరా చేసి  ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మామిడి తోటలలో 50% పూత దశకు చేరిన పచ్చిరొట్ట పైరును నేలలోకి కలియ దున్నటం వలన కలుపు నియంత్రించబడి, నేల యొక్క భౌతిక, రసాయన మరియు జీవసంబంధమైన లక్షణాలు మెరుగుపడి 9.2% దిగుబడి పెరుగుదలకు తోడ్పడింది.

ప్రస్తుతం నిక్రా క్లస్టర్ మరియు సమీప గ్రామాల్లోని మామిడి రైతులు సుమారు 100 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ సాంకేతికతను అవలంభిస్తున్నారు.




## 5. కందకాల మరియు గట్ల నిర్మాణాలు ఏర్పాటుచేయుట

కెవికె వారు నిక్రా గ్రామాలకు చెందిన 34 మంది రైతులతో 39.1 హెక్టార్ల వర్షాధార మామిడి తోటలలో నీటి ఎద్దడి మరియు బెట్ట పరిస్థితుల ప్రభావాన్ని అధిగమించడానికి, కందకాలు మరియు గట్ల నిర్మాణాలను ప్రోత్సహించుటకు, వాలు శాతం బట్టి తోట సరిహద్దులో 5x1x0.6 మీటర్ల కందకాలను త్రవ్వి, తవ్విన మట్టిని కందకం వెంబడి 0.3 మీటర్ల ఎత్తు మరియు 1 మీ వెడల్పుతో గట్లను వేయటం జరిగింది. దీని వలన వాన నీరు కందకాలలో నిల్వ చేయబడి, వర్షపు నీటి సంరక్షణకు దోహదపడిన కారణంగా మామిడి రైతులు 14.3% అధిక దిగుబడిని సాధించారు



## 6. సబ్ సాయిలర్‌తో లోతు దుక్కు విధానం




నిక్రా క్లస్టర్ గ్రామాలలో 55 మంది రైతుల పొలాల్లో 22.0 హెక్టార్లలో వర్షాధారంగా సాగు చేసే వేరుశగన పంటలో సబ్ - సాయిలర్ పరికరం వినియోగించి భూమిని తయారు చేయుటం, తర్వాత 30-35 రోజులప్పుడు మీటరు దూరంలో 10-25 సెం.మీల లోతైన సాళ్ళ ఏర్పర్చటం వలన వర్షపు నీటి సంరక్షణలో సహాయపడ్డాయి. దీని వలన వర్షాధారపు వేరుశనగ పంటలో 11.7% దిగుబడి పెరిగింది మరియు రూ.7,500/- నికరాదాయాన్ని హెక్టారుకు రైతులు సాధించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కస్టమ్ హైరింగ్ సెంటర్ నుండి సబ్-సాయిలర్‌ను పొందడం ద్వారా ఎక్కువ మంది రైతులు ఈ సాంకేతికతను అవలంబిస్తున్నారు.



## 7.వేరుశనగ పంటలో స్ప్రింక్లర్ల వినియోగం




నిక్రా గ్రామాలలో వర్షాధార వేరుశనగలో పంట కీలక దశలలో నీటి ఎద్దడి మరియు బెట్ట పరిస్థితుల కారణంగా రైతులు తరచుగా పంట వైఫల్యాన్ని చవిచూస్తుంటారు. నిక్రా పథక కాలంలో 47 మంది రైతులు కస్టమ్ హైరింగ్ సెంటర్‌లో అందుబాటులో వుంచబడిన స్ప్రింక్లర్స్‌ను ఉపయోగించి 16.5 హెక్టార్ల వేరుశనగ పంటకు నీటితడులను అందించి నీటి ఎద్దడి పరిస్థితిని అధిగమించి సుమారు 32% అధిక దిగుబడిని సాధించారు. క్లస్టర్ గ్రామాలలోని ఇతర వర్షాధార వేరుశనగ రైతులు నీటి ఎద్దడి కాలంలో బెట్ట పరిస్థితులలో తమ పంటను కాపాడేందుకు స్ప్రింక్లర్ పద్ధతిని అవలంబించడం ప్రారంభించారు.



## బి. పంటల సాగు కార్యక్రమాలు

వీటికి సంబంధించి కెవికె వారు వివిధ పంటలలో వాతావరణ అనుకూలమైన మరియు అధిక దిగుబడినిచ్చే రకాలను, బెట్టను తట్టుకునే రకాలను, తెగులు తట్టుకునే రకాలను ప్రాచుర్యపరుచుటకు వివిధ ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించారు.

### 1.బెట్టను తట్టుకుని అధిక దిగుబడి నిచ్చే వేరుశనగ రకం

నిక్రా క్లస్టర్ గ్రామాల్లో దాదాపు 65 హెక్టార్ల విస్తీర్ణంలో వేరుశనగ పంటను సాగు చేస్తున్నారు. నిక్రా పథక కాలంలో కెవికె వారు 78 మంది రైతులతో 30.5 హెక్టార్ల విస్తీర్ణంలో బెట్టను మరియు మొవ్వకుళ్లు తెగులును తట్టుకొనే 'ధరణి' వేరుశనగ రకం ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించారు. 'కదిరి-6' రకంతో పోల్చుకుంటే 'ధరణి' వేరుశనగ రకం 16% ఎక్కువ దిగుబడి మరియు హెక్టారుకు రూ.11,815/- అదనపు ఆదాయానిచ్చింది. గ్రామంలోని కొందరు రైతులు విత్తన సాగుదారులుగా మారారు మరియు ఇతర రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలను సరఫరా చేయుగలగుతున్నారు.



## 2. డ్రమ్ సీడర్ వరి సాగు విధానం



46 మంది రైతులతో 19.5 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రమ్ సీడర్‌తో వరిని నేరుగా విత్తు పద్ధతిపై ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించడం జరిగింది. ఈ పద్ధతిలో తక్కువ విత్తనం, కూలీలు, నీటి వనరులు అవసరం, ఫలితంగా సాంప్రదాయ పద్ధతితో పోల్చితే 10.8% అధిక ధాన్యం దిగుబడి, 13.1% తక్కువ సాగు వ్యయం మరియు 53% ఎక్కువ నికరాదాయం రావడం జరిగింది



## 3. తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే టమాట రకం



నిర్రా గ్రామాలలో టమాటను సుమారు 100 హెక్టార్ల విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారు. టమాట సాగులో ప్రధాన సమస్య రైతులు సాగుచేసే ప్రైవేట్ హైబ్రిడ్స్‌లలో అనేక రకాల తెగుళ్లు సోకి ఎక్కువ తెగులు మందులు వాడాల్సిరావడం తద్వారా దిగుబడులు తగ్గుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించడానికి, ఐ ఐ హెచ్ ఆర్ వారు రూపొందించిన మూడు రకాల తెగుళ్లను (బాక్టీరియల్ విల్ట్, ఎర్లీ బ్లైట్ మరియు టమాట లీఫ్ కర్ల్ వైరస్) తట్టుకొనే హైబ్రిడ్ టమాట 'అర్కా సామ్రాట్' రకం ఉపయోగించి 52 మంది రైతులతో 18.5 హెక్టార్లలో ప్రదర్శనా క్షేత్రాలను కెవికె నిర్వహించింది. అర్కా సామ్రాట్ హైబ్రిడ్ రకం ఆకు మాడు తెగులు, వైరస్ తెగుళ్లను తట్టుకొని, ప్రైవేట్ హైబ్రిడ్ కంటే 9.2% అదనపు దిగుబడినిచ్చింది. అంతే కాకుండా, ప్రైవేట్ రకంతో పోల్చుకుంటే, రైతులు సాగు వ్యయం హెక్టారుకు రూ॥ 6,450/- తగ్గించుకోవటంతో పాటు దాదాపు రూ॥ 32,500/- అదనపు ఆదాయం పొందడం జరిగింది.



## 4.అంతర పంటల సాగు విధానం



వర్షాధార మామిడిలో అంతరపంటగా అనుము సాగు విధానం ప్రాచుర్యపరచటం కోసం 74 ప్రదర్శనా క్షేత్రాలను 43 హెక్టార్ల విస్తీర్ణంలో నిర్వహించటం జరిగింది. ప్రదర్శనా క్షేత్రాలలో మామిడి దిగుబడి కాకుండా 37.42 క్వింటాల అనుము పంట దిగుబడితో అదనపు ఆదాయాన్ని నమోదు చేయుటం జరిగింది. ఈ పద్ధతిని రైతులు నిక్రా గ్రామాలలో సుమారు 60 హెక్టార్లతో అనుసరిసున్నారు

## 5.టమాటలో సమగ్ర పంట యాజమాన్యం

టమాటలో సమగ్ర పంట యాజమాన్యం పై నిర్వహించిన ప్రదర్శనా క్షేత్రాలలో జీవన ఎరువులైన అజోటోబాక్టర్, ఫాస్ఫోబ్యాక్టీరియా, బవేరియ బేసియా నా, సుడోమోనాస్, వేప నూనె, ఎర బుట్టలు, జిగట అట్టలు వినియోగించటం జరిగింది. ప్రదర్శనా క్షేత్రాలలో క్రిమి కీటక సంహారక మందుల వాడకం తగ్గి హెక్టారుకు సుమారు రూ.12,500/- ఆదా అయింది. రైతు క్షేత్రాల (40.3 ట/హె) కంటే ప్రదర్శనా క్షేత్రాలలో 32.3% అధిక దిగుబడి (59.5 ట/హె) నమోదు అయింది.



## 6.పంట వైవిధ్యం



అధిక పంట ఉత్పత్తి కలిగిన సీజనులో ధరల హెచ్చుతగ్గులు టమాట సాగుదారులకు ప్రధాన అడ్డంకిగా మారి రైతులకు పెద్ద నష్టాన్ని మిగులుస్తుంది. సీజనుకనుగుణంగా టమాట మార్కెట్ విపత్తును అధిగమించడానికి కెవికె వారు అధిక రాబడినిచ్చే చామంతి సాగును 40 మంది రైతులతో 14 హెక్టార్లలో ప్రవేశపెట్టింది. టమాటకు మార్కెట్ ధరలు తక్కువగా ఉన్న సమయంలో చామంతి సాగుతో హెక్టారుకు రూ. 2.30 లక్షల రూపాయులు అదనపు రాబడిని రైతులు పొందగలిగారు



## సి. పశువులకు సంబంధించి కార్యక్రమాలు

క్లస్టర్ గ్రామాల్లో పాడి పెంపకంకు సంబంధించి కెవికె వారు అధిక దిగుబడినిచ్చే పశుగ్రాసం రకాలు, అజోల్లా, పోషక మిశ్రమాలు మరియు యూరియా మొలాసిస్ ఇటుకలను ప్రదర్శించింది. వేసవిలో ఫాగర్‌ల వినియోగంతో పశువుల పాక యాజమాన్యం, గ్రామీణ మహిళలకు ఆదాయాభివృద్ధి కోసం పెరటి కోళ్ళ పెంపకం ప్రోత్సహించారు.

### 1.మేలైన పశుగ్రాస రకాలు

దత్తత గ్రామాలలో వేసవి మరియు కరువు కాలంలో పశుగ్రాస కొరత పాడి పశువులలో పాల ఉత్పత్తిని చాలా ప్రభావితం చేస్తుంది. నిక్రా క్లస్టర్ గ్రామాలలో ఈ పరిస్థితిని అధిగమించడానికి, కెవికె వారు హైబ్రిడ్ నేపియర్ కో-4 మరియు ఎక్కువ సార్లు కోతకు  వచ్చే కో.ఎఫ్.ఎస్.-31 (CoFS-31) పశుగ్రాసపు జొన్న రకాలపై 205 ప్రదర్శనాక్షేత్రాలు, 41 హెక్టార్లలో నిర్వహించడం జరిగింది. స్థానిక రకాల కంటే వరుసగా కో-4 మరియు కో.ఎఫ్.ఎస్-31 రకాలలో 14.3% మరియు 20% మేత దిగుబడి పెరిగింది. ఈ మేలైన పశుగ్రాసాలను తినిపించడం వలన ప్రతి పాడి పశువులో రోజుకు 1-3 లీటర్ల పాల దిగుబడి కూడా పెరిగింది. ప్రస్తుతం హైబ్రిడ్ నేపియర్ కో-4 రకం క్లస్టర్ గ్రామాల్లో పశుగ్రాసపు రకాల విస్తీర్ణంలో 50% పైగా వాడుకలో ఉంది.



## 2. అజోల్లా పంపకం



అదే విధంగా నిక్రా క్లస్టర్ గ్రామాల్లో పాడిపశువులలో తక్కువ పాల ఉత్పత్తికి ప్రధాన కారణం అసమతుల్య పోషణ. అందువల్ల ప్రత్యామ్నాయ పశువుల మేతగా. అజోల్లాను పరిచయం చేసి సుమారు 50 ప్రదర్శనాక్షేత్రాలు నిర్వహించడం జరిగింది. రోజువారి మేత మరియు పశుగ్రాసంతో పాటు అజోల్లా తినిపించడం ద్వారా పాడి పశువులలో పాల దిగుబడి 1-2 లీటర్లు పెరిగింది.








## 3.ఫాగర్స్ వినియోగం

వేసవి కాలంలో క్లస్టర్ గ్రామాల్లోని పాడి రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అధికమైన వేడి. అధిక ఉష్ణోగ్రతల కారణంగా 15-40% పాల ఉత్పత్తి తగ్గుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి, కెవికె వారు వేసవిలో పశువుల పాకలలో వేడి తీవ్రతను తగ్గించు ఫాగర్ల వినియోగం పై 13 ప్రదర్శనలు నిర్వహించింది. దీని ఫలితంగా ప్రతి పాడి పశువులో సగటున 2-3 లీటర్ల పాల దిగుబడి పెరగడంతో పాటు రూ. 24,750/- అదనంగా ఆదాయం వచ్చింది.



## 4. పెరటికోళ్ళ పెంపకం

పెరటి కోళ్ల పెంపకం అనేది గ్రామీణ పేదలకు ముఖ్యమైన జీవనాధారం. ఎందుకంటే ఇది గుడ్లు మరియు మాంసం ద్వారా గృహాలకు ఆదాయ వనరులను అందిస్తుంది. అంతే గాకుండా ప్రతి కుటుంబానికి పౌష్టిక ఆహారం కూడా అందుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, నిక్రా క్లస్టర్ గ్రామాలలో కెవికె వారు పెరటికోళ్ల పెంపకం ప్రోత్సహించుటకు 6 నెలల వ్యవధిలో 1.5 నుండి 2.0 కిలోల శరీర బరువుతో సంవత్సరానికి 150 - 160 గుడ్లు పెట్టగలిగే మేలుజాతి 'రాజశ్రీ' కోడిపిల్లలు రైతులకు సరఫరా చేసింది. ప్రతి ఇంటికి సరఫరా చేసిన 10 కోడిపిల్లల పెంపకంతో వచ్చిన గుడ్లు మరియు మాంసాన్ని విక్రయించడం ద్వారా రైతులు సంవత్సరానికి రూ. 18,500/- ఆదాయం పొందవచ్చని ఫలితాలు సూచించాయి.







# డి. సంస్థాగత కార్యక్రమాలు

## 1. అద్దె యంత్ర పరికరాల కేంద్రం



వీటికి సంబంధించి నిక్రా గ్రామాలలో వ్యవసాయ యంత్ర పరికరాల అద్దె కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు కనీస రుసముతో పరికరాలను అందజేసి సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టడానికి వీలు కల్పించడం జరిగింది.

ఈ కేంద్రం ద్వారా 811 మంది రైతులు 548 హెక్టార్లలో లబ్ధి పొందారు. అలాగే రూ॥ 15,8641/- ఆదాయం రావడం జరిగింది



## 2. వాతావరణ కేంద్రం



రైతులకు సకాలంలో వాతావరణ సమాచారాన్ని అందించడానికి వాతావరణ కేంద్రం ఏర్పాటు చేసి వాతావరణ ఆధారిత సూచనలు ఎప్పటికప్పుడు అందజేయడం జరిగింది.

## 3. కమ్యూనిటి షేడ్‌నెట్ నర్సరీ పెంపకం




నిక్ర గ్రామాలలో మరియు సమీప గ్రామాలలో ఉన్న రైతులకు నాణ్యమైన మరియు ఆరోగ్యవంతమైన నారు మొక్కలను ఉత్పత్తి చేసి సరఫరా చేయడానికి గ్రామ స్థాయిలో కమ్యూనిటీ షేడ్ నెట్ నర్సరీలను స్థాపించడం జరిగింది.



## నిక్రా ప్రాజెక్ట్‌లో చేపట్టిన కార్యక్రమాలు

| కార్యక్రమాలు | సంఖ్య | లబ్దిదారులు |
|---|---|---|
| భూసార పరీక్షా పత్రాలు | 657 | 657 |
| రైతు శిక్షణా కార్యక్రమాలు | 122 | 3485 |
| పశు వైద్య శిబిరాలు | 07 | 1656 |
| విస్తరణ కార్యక్రమాలు | 254 | 5319 |
| అధికారుల సందర్శనలు | 15 | 31 |
| ప్రచురణలు | సంఖ్య | |
| వ్యాస ప్రచురణలు | 02 | |
| బులిటిన్‌లు | 04 | |
| కర పత్రాలు | 04 | |
| పోల్డర్స్ | 02 | |
| పత్రికా ప్రచురణలు | 164 | |
| అవార్డులు | | |
| రైతు స్థాయి | 06 | |
| కె.వి.కె శాస్త్రవేత్త | 02 | |
| స్థాయి | | |
| జోన్ స్థాయి | 03 | |
| జాతీయ స్థాయి | 01 | |
| సంస్థాగత కార్యక్రమాలు | ఉత్పాదన (క్వి) | లబ్దిదారులు |
| విత్తన నిల్వ కేంద్రం | 74 | 48 |
| పశుగ్రాస నిల్వ కేంద్రం | 175 | 100 |

# శిక్షణా కార్యక్రమాలు

















NICRA


NICRA




NICRA


National Innovations on Climate Resilient Agriculture
NICRA

## విస్తరణ కార్యక్రమాలు



మట్టి నమూనా సేకరణ



భూసార పరీక్ష పత్రాల పంపిణీ




చామంతి మరియు వేరుశనగ పంటలలో క్షేత్ర దినోత్సవం





టమాటలో జిగురు అట్టలు మరియు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు





టమాటలో పాలిథిన్ మల్చింగ్ వినియోగం పై అవగాహన



టమాటలో  ప్లాస్టిక్ మల్చింగ్ ప్రదర్శనా క్షేత్రం సందర్శన



టమాటలో పవర్ వీడర్ వినియోగం పై ప్రదర్శన



బ్రష్ కట్టర్‌ను ఉపయోగించి వరి కోత - ప్రదర్శన




ఇన్‌పుట్ డీలర్స్ నిక్రా గ్రామ సందర్శన




కిసాన్ మేళాను సందర్శించిన నిక్రా రైతులు



ధరణి వేరుశనగ ప్రదర్శనా క్షేత్రం సందర్శన



మ్యాంగో స్పెషల్ పిచికారి విధానం పై అవగాహన




రాజశ్రీ కోడి పిల్లల పంపిణీ




చెరువులలో పూడిక తీయుట

# పశు వైద్య శిబిరాలు





# వర్క్‌షాప్స్




అటారి జోన్ - 10 కెవికెలు ఖరీఫ్‌లో అమలు చేసిన కార్యక్రమాలు మరియు రబి ప్రగతి పై
కెవికెలో నిర్వహించిన సమీక్షా సమావేశం (10-11 జనవరి 2018)




ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక పై కెవికెలో నిర్వహించిన సమావేశంలో
మాట్లాడుతున్న డా.వై.జి. ప్రసాద్ , డైరెక్టర్, అటారి, జోన్-10 (22.07.2019)

## నిక్రా గ్రామాలను సందర్శించిన అధికారులు

### డా.ఎ.కె. సింగ్, డిడిజి, విస్తరణ, ఐసిఎఆర్, న్యూఢిల్లీ








## నీతి ఆయోగ్ టీమ్, న్యూఢిల్లీ





# క్యూ.ఆర్.టి. కమిటీ






## జోనల్ మోనిటరింగ్ కమిటీ, ఐ.సి.ఎ.ఆర్ - అటారి, జోన్ - 10 అధికారులు మరియు జోన్-10 కృషి విజ్ఞాన కేంద్రాల ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్














## కమీషనర్, ఉద్యానశాఖ, విస్తరణ సంచాలకులు, ఆంగ్రూ, పాలక మండలి సభ్యులు, ఆంగ్రూ, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ, తమిళనాడు మరియు కర్ణాటక రైతులు నిక్రా ప్రాజెక్ట్ సందర్శన















# అవార్డులు




శ్రీ అమితాబ్ కాంత్, సిఈఓ, నీతి ఆయోగ్ వారి చేతుల మీదగా "మహీంద్రా అండ్ మహీంద్రా కృషి విజ్ఞాన కేంద్ర సమ్మాన్ అవార్డ్ 2019" అందుకుంటున్న దృశ్యం




ప్రశంసా పత్రం - ఉత్తమ నిక్రా ప్రాజెక్ట్ (2018) కు గాను అటారి జోన్ - 10 కృషి విజ్ఞాన కేంద్రాల జోనల్ వర్క్‌షాప్ నందు డా. ఎ.కె.సింగ్, డిడిజి, ఐసిఎఆర్, న్యూఢిల్లీ వారి నుండి అందుకుంటున్న దృశ్యం



హిస్సార్, హరియాణలో నిర్వహించిన జాతీయ సెమినార్‌లో నిక్రా ప్రాజెక్ట్‌లో చేపట్టిన
కార్యక్రమాలకు గాను ఉత్తమ మౌఖిక ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం




నిక్రా వినూత్న రైతులు శ్రీమతి. యం. సుధారాణి మరియు శ్రీ. చెంగల్‌రెడ్డిలు గౌరవ ఉపరాష్ట్రపతి,
క్రీడా మరియు అటారి వారి నుండి "ఉత్తమ రైతు పురస్కారాలు" అందుకుంటున్న దృశ్యం



**PJTSAU,** హైదరాబాద్‌లో జరిగిన 5వ అంతర్జాతీయ అగ్రానమి కాంగ్రెస్‌లో నిక్రా పథకంపై రూపొందించిన వీడియోను విడుదల చేస్తున్న డా. ఎ.కె.సింగ్, డిడిజి, విస్తరణ, ఐసిఎఆర్, న్యూఢిల్లీ



నిక్రా గ్రామంలో వాతావరణ కేంద్రాన్ని ప్రారంభించిన డా. ఎ.కె.సింగ్, డిడిజి, విస్తరణ, ఐసిఎఆర్, న్యూఢిల్లీ

వనస్థలి, కరకంబాడి పోస్ట్, రేణిగుంట మండలం, చిత్తూరు జిల్లా
ఆంధ్ర ప్రదేశ్-517 520, ఫోన్: 7981070420
E-mail: rasskvk@gmail.com, Website:kvkchittoor.org